తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
గురువారం
19 ఫిబ్రవరి 2026
పేజీలు : 12
Follow :

# ఎస్ఐఆర్ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్,బ్యూరో ఫిబ్రవరి18 (జనం సాక్షి) : జిల్లాలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలెక్టోరల్ రోల్స్ సవరణ ఓటరు జాబితా మ్యాపింగ్ పనులను వేగవంతం చేసి, వచ్చే 20 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కంప్యూటర్ శిక్షణ మందిరంలో మహబూబ్ నగర్ అర్బన్ మండల బియల్ఓలకు నిర్వహించిన ఆన్-లైన్ ఓటర్ సవరణ ప్రక్రియను ఆమె పరిశీలించారు. మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలో ఇప్పటివరకు కేవలం 38 శాతం మాత్రమే ఓటరు జాబితా మ్యాపింగ్ పూర్తయిందని గుర్తించి, వచ్చే 20 రోజుల్లో కనీసం 80 శాతం వరకు పురోగతి సాధించాలని సూచించారు. బియల్ఓ లు, సూపర్వైజర్లు కచ్చితంగా క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రతి ఇంటిని సర్వే నిర్వహించాలని, లేని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. బియల్ఓలతో మాట్లాడుతూ, ఓటరు జాబితా నవీకరణలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కబియల్ఓ తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, 2025 తాజా ఓటరు జాబితాలోని పేర్లను 2002 ఓటరు జాబితాతో సరిపోల్చి మ్యాపింగ్ చేయాలని స్పష్టం చేశారు. ప్రోజనీ మ్యాపింగ్‌ను కూడా ఖచ్చితంగా నిర్వహించి నిర్దేశించిన టార్గెట్ ను పూర్తిచేయాలని అన్నారు. ప్రోజనీ మ్యాపింగ్ కొరకు ఇతర అసెంబ్లీ నియోజిక వర్గాలలో ఎక్కడైనా 2002 ఓటరు జాబితాలో ఓటరూ లేదా వారి యొక్క తల్లితండ్రులు, తాత,అమ్మలు ఉన్నచో అక్కడి బియల్ఓ లను సంప్రదించి మ్యాపింగ్ చేయించుకోవాలని అన్నారు. సవరణలో భాగంగా ఏవైనా పేర్ల తొలగింపులు లేదా చేర్పులు ఉంటే వాటిని పూర్తి స్థాయి పరిశీలన అనంతరం మాత్రమే నమోదు చేయాలని సూచించారు.



# వింటేజ్ కంపెనీ కాలుష్యంతో ప్రజలకు అవస్థలు

**- పలుమార్లు హెచ్చరించిన పట్టించుకోని అధికారులు**

**- కంపెనీ బందుకు పిలుపునిస్తున్న గ్రామస్తులు**

వెల్దండ ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : వింటేజ్ కంపెనీ నుండి వెలువడే వ్యర్థ పదార్థాలతో, గాలి కలుషితమై రాచూరు గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులు రాత్రి పగలు వ్యవసాయ పొలాలకు వెళ్లే తరుణంలో కంపెనీ నుండి వెలువడే నేను తప్పు దుమ్ము, ధూళి కళ్ళలోకి చేరి వాహనదారులు ప్రమాదాలకు గురైన సందర్భాలు కోకోల్లలుగా ఉన్నాయని మండిపడ్డారు. ఈ విషయాన్ని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా.. దున్నపోతు మీద వాన కురుస్తున్నట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా నాయకులు అధికారులు స్పందించి వింటేజ్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# టీఎన్జీవో 2026 డైరీ ఆవిష్కరించిన కలెక్టర్



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఛాంబర్ లో టీఎన్జీవో 2026 సంవత్సరపు డైరి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటెష్ జిల్లా కార్యదర్శి యం.డి.షర్ఫొద్దిన్ వారి సంఘం ఆధ్వర్యంలో టీఎన్జీవో 2026 డైరీ ని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తుల సమస్యలు కలెక్టర్ తో చర్చించి సమస్యల పరిష్కారానికి సానుకూల హామీ ఇవ్వడం జరిగినది.

ఈ కార్యక్రమంలో టిఎన్జీవో సంఘం సభ్యులు నాగర్ కర్నూల్ యూనిట్ ప్రెసిడెంట్ సయ్యద్ నజీర్, జిల్లా సంఘ సభ్యులు పాపిశెట్టి శీను, చెన్నకేశవ, కరీముల్లా, ఆనంద్, శివ రత్నమ్మ, అలివేలు, అమర్, స్కైలాబ్ పాల్గొన్నారు.



## ఏకలవ్య పాఠశాల - కల్వకుర్తిలో ఆరవ తరగతి ప్రవేశానికి నేడే చివరి తేది

**ప్రిన్సిపాల్ - సుమన్ కుమార్**

వెల్దండ ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : సీబీఎస్ఈకి అనుబంధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థ అయిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ కల్వకుర్తి లో ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని ప్రిన్సిపాల్ సుమన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో దరఖాస్తు చేయదలచిన వారు షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) వర్గానికి చెంది ప్రస్తుతం 5 వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు, అభ్యర్థులు 31 మార్చి 2013 నుంచి 31 మార్చి 2016 మధ్య జన్మించిన వారై మిగతా3లో

# భూత్పూర్ పి.హెచ్.సి, కె.జి.బి.విలను తనిఖీ చేసిన కలెక్టర్



భూతపూర్ ఫిబ్రవరి 18(జనం సాక్షి): భూత్పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ముందుగా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ప్రీ ఫైనల్ ఎగ్జామ్ రాసిన హిందీ పేపర్ పరిశీలించారు. విద్యార్థులను ఈరోజు హిందీ ఎగ్జామ్ ఎలా రాశారు అని అడిగారు? అక్కడున్న విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ అక్కడున్న విద్యార్థులతో హిందీ ఎగ్జామ్ పేపర్ ను చదివించింది. కేజీబీవీలో మధ్యాహ్న భోజనం కూడా పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సందర్భంలో విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశించుకొని ఉన్నత విద్య అభ్యసించాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా, మిగతా2లో



## ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేను కలిసిన ఐజ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం సత్కారం

అల్లంపూర్ ఫిబ్రవరి 18. (జనం సాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా, ఆలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీలో లినూతన చైర్మన్. సి.ఎం. సురేష్ , వైస్‌చైర్మన్ మాల నర్సింహులు, వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి , పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు.. .ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆలంపూర్ శాసనసభ్యులు విజయుడు మర్యాదపూర్వకంగా కలిసి, బుకాయిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్‌కు ఘనసన్మానం



కల్వకుర్తిరూరల్,18,(జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్ చైర్పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన బృంగి రత్నమాల ఆనంద్ కుమార్‌కు బుధవారం ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లల రాములు ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు గజమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు. తనని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలకు మున్సిపల్ చైర్పర్సన్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి గౌడ్,శ్రీశైలం, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి కథనానికి స్పందించిన సర్పంచ్






రాజాపూర్, ఫిబ్రవరి 18(జనంసాక్షి) : "నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు " అనే కథనానికి రాజాపూర్ మండలంలోని గుండ్ల పొట్లపల్లి గ్రామ సర్పంచ్ మాసయ్య స్పందించి, స్వచ్ఛందంగా తమ గ్రామంలోని క్రీడా ప్రాంగణాన్ని శుభ్రంచేసి, ప్రాంగణంలో ఉన్న పిచ్చిమొక్కలు తొలగించి క్రీడాకారులు ఆటలు ఆడుకునేందుకు అనువుగా తయారుచేశారు. ఈ గ్రామ సర్పంచ్ చేసిన ఈ పనిని పలువురు హర్షిస్తున్నారు. ఇలాగే మరెందరు ముందుకు వస్తారో వేచి చూద్దాం.

# గిరిజన తాండాల్లో ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించిన ఎమ్మెల్యే

రాజాపూర్, ఫిబ్రవరి 18(జనంసాక్షి) : పేదల సొంతింటి కల సాకా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. సింగమ్మగూడ గ్రామపంచాయతీ పరిధిలోని అంజమ్మ గడ్డ తండా, హేమ్లా తండా, నాన్ చెరువు తాండా లో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను బుధవారం రోజున జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడి, ప్రభుత్వం పేదల గృహావసరాలను తీర్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి అర్హుడికి గౌరవప్రదమైన నివాసం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అనేక కుటుంబాలు సొంత ఇంటి కలను సాకారం చేసుకున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే తండాల అభివృద్ధికి అవసరమైన రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను కూడా దశల వారీగా అందించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించే దిశగా పనిచేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ



సునీత శ్రీనివాస్ నాయక్, స్థానిక సర్పంచ్ రాఘవేందర్ నాయక్, గోపినాథ్, గణేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు... పొన్న శంకర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు

కాంగ్రెస్ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎం. జార్జ్వెల్లడి



సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి)
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమి కోసం పనిచేయడమే కారణం విలేకరుల సమావేశంలో వెల్లడించిన పార్టీ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎం. జార్జ్ సంగారెడ్డి పట్టణానికి చెందిన కాంగ్రెస్? నాయకుడు పొన్న శంకర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామని సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎం.జార్జ్ బుధవారం విలేకరుల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్‌కు వ్యతిరేకంగా పనిచేసిన కారణంగా పొన్న శంకర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## భూత్పూర్ పి.హెచ్.సి, కె.జి.బి.విలను తనిఖీ చేసిన కలెక్టర్

ఆహార నాణ్యత ఎలా ఉంది విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణ లో ఆడుకోడానికి ప్లై గ్రౌండ్, షెడ్డు నిర్మాణం కు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.



## పెంట్లవెల్లిలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు




**పెంట్లవెల్లి :** మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలులి ఘనంగా ప్రజల సమక్షంలో ఘనంగా జరిగాయి. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో మెడికల్ హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కేసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేవరకు ఒక యుద్ధ వీరుల కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేయాలని వారులి లిపిలుపుని చ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమేనా అనేలి లిఅనుమానాల మధ్య.. ఒక్కడంటే ఒక్కడే తెలంగాణ వస్తది, అది బంగారు తెలంగాణగా మారుతదని నమ్మిం డు ఉక్కు సంకల్పం కలిగిన ఆ ఒక్కడే.. కేసీఆర్ అని తెలియచేసారు. ఉద్యమాల తెలంగాణను పదేళ్లలోనే ఉజ్వల తెలం గాణగా, బంగారు తెలంగాణాగా, పాడిపంటల తెలంగాణగా మార్చి, దేశానికే తలమానికంగా నిలిపినలి లిధీరుడు మన కేసీఆర్ వారు అన్నారు. కాంగ్రెస్ 420 హామీలను నమ్మి మోసపోవద్దు ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలోని మండల ంలోని సర్పంచులు, ఉప సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## చిన్న తాండ్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తాళం




అల్లంపూర్ ఫిబ్రవరి 18. (జనం సాక్షి)
అల్లంపూర్ నియోజకవర్గం లో అయిజ మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో కొత్తగా నిర్మించిన భవనంలోని విద్యార్థులను కాంట్రాక్టర్, బయటకు పంపించి తాళం వేశారు.

ఈ విషయమై కాంట్రాక్టర్ రమేష్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా నా పరిస్థితి చాలా దారుణంగా ఉంది,ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. చిన్న తాండ్రపాడు గ్రామంలో కొత్తగా స్కూల్ భవనం నిర్మించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు బిల్లులు మంజూరు చేయకుండా అధికారులు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు దానికి సంబంధించిన బిల్లు ఏఈ అజాం బిల్లును ఆపడం జరిగిందని ఆవేదన చెందారు. భవనం కోసం తెచ్చిన అమౌంట్‌కు వడ్డీలు కట్టలేక నరకయాతన అనుభవిస్తున్నాను ఏ ఈడిఇలు మాత్రం అప్పుడు వస్తాను ఇప్పుడు వస్తాను అంటూ కాలయాపన చేస్తున్నారు. దానికి సంబంధించిన బిల్లులు ఇస్తేనే తాళం తీస్తానంటూ పేర్కొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్పర్సన్ అక్కి శ్రీనివాస్ గౌడ్

పెబ్బేరు ఫిబ్రవరి 18 (జనం సాక్షి)
వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ గా అక్కి శ్రీనివాస్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. వైస్ చైర్మన్ గా పరమయ గారి సుమిత్ర ఎల్లారెడ్డి బాధ్యతలు చేపట్టారు. అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ దంపతులను ప్రత్యేకంగా సన్మానించారు. ముందుగా మున్సిపల్ చైర్ పర్సన్ చాంబర్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొదటి సంతకాన్ని పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా బట్టల పంపిణీ చేసేందుకు సంతకం చేశారు. బాధ్యతాయుతంగా పదవిని నిర్వహించాలని, ప్రజలకు సేవాహితంగా పని చేయాలని సూచించారు. మరో 15 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ కమీషనర్లు శివ సాయి జమ్ములమ్మ, తాటికొండ కృష్ణ,ఫర్వీనా షకీల్ శివ భాగ్యలక్ష్మి, ప్రత్యేకంగా శాలువా కప్పి అభినందించారు.



మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కారణమైన నాయకులను కార్యకర్తలను అభినందించి శాలువా కప్పారు. వివిధ సంఘాల నాయకులు నూతన చైర్మన్‌ను శాలువా పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్, మిడిదొడ్డి మాధవి ,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, మండల స్థానిక నాయకులు, వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, దయాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట రాములు, రంజిత్ కుమార్, రామన్ గౌడ్, రణధీర్, ఐజాక్, నరసింహనాయుడు, షబ్బీర్ రాజు గౌడ్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



# హిందీ ప్రతిభ పరీక్షలో గీతాంజలి పాఠశాలకు చెందిన ఆణిముత్యం

మద్దూరు ఫిబ్రవరి 18 (జనం సాక్షి)
మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గీతాంజలి పాఠశాల నుండి ఆరవ తరగతి విద్యార్థిని ముద్ది.ఆర్తి మన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. ఫిబ్రవరి 8న హిందీ సేవా సదన్ మహా విద్యాలయం వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన హిందీ ప్రతిభ పరీక్షల్లో మద్దూరులోని గీతాంజలి పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థిని ముద్ది ఆర్తి తండ్రి ముద్ది బాలరాజు రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. ఇలాంటి విజయాలు భవిష్యత్తులో ఇంకా ఎన్నో సాధించి తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు పేరు తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం సత్కరించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికీ జైలు



కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 18,(జనంసాక్షి):- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల కేంద్రంలో డ్రంకన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్షతోపాటు జరిమానా విధించడం జరిగిందని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మక్తల్ ఆతిథ్యం

**ఈనెల 20 నుంచి నాలుగు రోజులపాటు సీఎం కప్ పోటీలు..**
**క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారి నేతృత్వంలో ఏర్పాట్లు..**
**33 జిల్లాల నుంచి బరిలో దిగనున్న 66 జట్లు...**
**మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు**





మక్తల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)
సీఎం కప్ నిర్వాణంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారి నేతృత్వంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మక్తల్ పట్టణం ఈనెల 20 నుంచి 23 వరకు నాలుగు రోజుల పాటు ఆతిథ్యం ఇవ్వనందని మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం మక్తల్ మినీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం విలేకరుల సమావేశంలో వార్డు కౌన్సిలర్లతో కలిసి మాట్లాడుతూ.. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారి సొంత నియోజకవర్గం మక్తల్ పట్టణంలో తొలిసారిగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు సీఎం కప్‌లో భాగంగా ఏర్పాటు చేశారని, 33 జిల్లాల నుంచి మహిళల్లో పురుషుల విభాగంలో 66 జట్లు కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. సుమారు 1500 మంది పైగా క్రీడాకారులు, కోచ్‌లు, సహాయక సిబ్బంది, పీఈటీలు, ప్రముఖులు పాల్గొంటారని... ఈ సందర్భంగా క్రీడా పోటీలకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో రాష్ట్రస్థాయిలో క్రీడారంగంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, క్రీడలలో తెలంగాణ నుంచి లింక్స్ స్థాయికి చేరుకునే విధంగా కోచింగ్‌తో పాటు ఇతర అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో క్రీడాకారులకు కొదువ లేదని, వారికి సరైన నైపుణ్యం ప్రోత్సాహం కల్పిస్తే అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతారని, ఆదిశగా మంత్రి వాకిటి శ్రీహరి చొరవ చూపుతున్నారని తెలిపారు. మక్తల్ పట్టణంలో సైతం దాదాపు 40 కోట్లకు పైగా నిధులతో మినీ స్టేడియం చేపడుతున్నారని,మక్తల్ ను సరికొత్త క్రీడా హబ్ గా తీర్చిదిద్దేందుకు మంత్రి వాకిటి శ్రీహరి చర్యలు చేపడుతున్నారని అన్నారు. సీఎం కప్ విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సరిత గోవిందరావు, కలాల్ శ్రీవిద్య నిరంజన్ గౌడ్, రహీం పటేల్, ఆల్కూరి పావని, జుట్ల అనిత శ్యామ్, మహేష్ కుమార్, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, ఫయాజ్, అంజి, జిల్లా క్రీడా యువజనశాఖ అధికారి వెంకటేష్ శెట్టి, పీఈటీలు విష్ణువర్ధన్ రెడ్డి, రవికుమార్, నరేష్ కుమార్, మౌలాలి, రాఘవేందర్, భీమ్ రెడ్డి, రాజేశ్వరి, పరంజ్యోతి, రూప, మీనా కుమారి, సౌమ్య, రేణుక, స్వరూప స్థానిక నాయకులు నీలప్ప ముదిరాజ్, వాకిటి శ్యామ్, కల్లూరి గోవర్ధన్, వాకిటి భీమేష్, అస్మద్దీన్, తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయులై ఆకట్టుకున్న విద్యార్థులు

నారాయణపేట ఫిబ్రవరి 18(జనం సాక్షి): నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవ హరించి విశేషంగా ఆక ట్టుకున్నారు.విద్యార్థులు అన్ని సబ్జెక్టులో చక్కగా బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తము 25 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఎమ్మెల్యేగా లావణ్య జిల్లా కలెక్టర్ గా కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారిగా ఆదిత్య, మండల విద్యాధికారిగా రాఘవేణి, ఉపాధ్యాయులుగా భారతి అక్షిత అనిత కేశవకుమార్ రాహుల్ నవ్య శ్రీ ఆర్ నవీన్ రిత్విక అక్షయ మహేశ్వరి శ్రీలేఖ సలోని ఎల్ శిరీష దీపిక చరణ్ సాయి చరణ్ రేవంత్ ప్రభాస్ శ్రీవాణి మానస అంజలి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవ హరించి ఆకట్టుకున్నారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు అభినందించారు.

# గురువులను సత్కరించిన శిష్యులు



సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)
వాళ్లంతా ఏడు పదుల వయస్సు దాటిన వారే. వివిధ రంగాలలో లబ్ద ప్రతిష్టులు. తమకు పాఠాలు బోధించిన లెక్చరర్లను వినూత్నంగా సత్కరించారు. సాధారణంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాలలో గురువులను సత్కరించడం మామూలే. అందుకు భిన్నంగా 51 సంవత్సరాల క్రితం డిగ్రీలో తమకు పాఠాలు బోధించిన మాజీ ఎమ్మెల్సీ, ఐఐటి రామయ్య (మ్యాథ్స్), మధుసూదన్ (ఫిజిక్స్), నాగేశ్వరరావు (కెమిస్ట్రీ)లను హైదరాబాదులోని వారి ఇళ్ల వద్దకే వెళ్లి మంగళవారం శాలువా కప్పి బొకే, పండ్లు అందజేసి సత్కరించారు. 1975లో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఎంపీసీ విద్యనభ్యసించిన తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు నందిని సిద్ధారెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లుగా పదవీ విరమణ చేసిన డా. నాగభూషణం డ కిష్టయ్య, లెక్చరర్ గా రిటైరయినా సంపత్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ కొమురవెల్లి అంజయ్య, వివిధ రంగాలకు చెందిన బి మల్లేశం, నర్సింహారెడ్డి, కే.లక్ష్మీనారాయణ, చింత సత్యనారాయణ, గాల్ రెడ్డి, రామచంద్రమూర్తి, యస్ యన్ చారి, పీ. లక్ష్మీనారాయణ, గౌరయ్య, జగన్మోహన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాల - కల్వకుర్తిలో ఆరవ తరగతి ప్రవేశానికి నేడే చివరి తేది

ఉండాలన్నారు. దివ్యాంగులైన పిల్లలకు రెండు సంవత్సరాల వయో సడలింపు ఉంటుందని, వారి తల్లితండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాలలో 2 లక్షలుగా, గ్రామీణ ప్రాంతాలలో 1. 5 లక్ష లకు మించకూడదని



అన్నారు. దరఖాస్తుల చివరి తేది ఫిబ్రవరి 20, 2026 వరకు ఆన్లైన్ అడ్రస్ ఒవఎతీం.ప్త్రిజ.అఆ లో అప్లై చేసుకోవాలని తెలిపారు. 6వ,తరగతిలో మొత్తం 60 సీట్లు ఉంటాయి. వీటిలో 30 సీట్లు బాలురకు, 30 సీట్లు బాలికలకు కేటాయించబడ్డాయని తెలియజేశారు. ఇందులో ఎస్టీ విద్యార్థిని,విద్యార్థులకు 90% సీట్లు కేటాయించబడతాయి.

# శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు శాంతియుతంగా నిర్వహించండి

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎస్పీ డి.జానకి



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 16 (జనం సాక్షి): ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జిల్లాలో నిర్వహించబడే ఉత్సవాలు, ర్యాలీల దృష్ట్యా శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పి డి.జానకి, నిర్వాహకులకు క్రింది కఠిన సూచనలు జారీ చేశారు. జిల్లా ఎస్పి నిర్వాహకులు నిబంధనలు పాటించి శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని హెచ్చరించారు.

## పటిష్ట బందోబస్తు

### ముందే అనుమతి పొందాలి

### - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18(జనం సాక్షి): శివాజీ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 54 శోభాయాత్రలు, బైక్ ర్యాలీలు నిర్వహించనున్న నేపథ్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. శివాజీ జయంతి శోభాయాత్ర, బైక్ ర్యాలీలకు ముందుగా పోలీసుల అనుమతి తప్పనిసరి అని, ర్యాలీ నిర్వహించే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నూతన శివాజీ విగ్రహాలను ప్రతిష్టించాలంటే తప్పనిసరిగా పరిమిషన్ తీసుకోవాలని అందుకు నిర్వాహకులు, ఆర్గనైజర్లు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.



# ఆరుర్ గ్రామపంచాయతీలో పర్యటించిన గ్రూప్-1 అధికారులు

## గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా..

సదాశివపేట ఫిబ్రవరి 18(జనం సాక్షి) : గ్రూప్-1 అధికారులు మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు మండల పరిధిలోని ఆరుర్ గ్రామాన్ని సందర్శించి గ్రామాల్లోని అభివృద్ధి పనులను పరిశీలించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆర్డీవో స్థాయి అధికారి వెంకటేష్ ప్రసాద్, మున్సిపల్ అధికారి ఫణి గోపాల్ , డీస్పీలు నరేష్ కుమార్ యశశ్విని, కవిత గ్రామంలో పర్యటించి, క్షేత్రస్థాయిలో అమలవుతున్న పథకాలపై ఆరాతీశారు. ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, తాగునీరు, మురుగు కాల్వలు, పారిశుధ్య నిర్వహణను అడిగితెలుసుకున్నారు. కూలీలతో ముఖాముఖిగా చర్చించారు. అనంతరం డంపింగ్ యార్డు, పల్లెప్రకృతివనాలను, వైకుంఠ ధామాలను సందర్శించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయికోటి లావణ్య మధు, ఉపసర్పంచ్ విఠల్ ,పంచాయతీ కార్యదర్శి మల్లేశం గౌడ్, మాజీ సర్పంచ్ మధు ,వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు అంగన్వాడీ ఆశాలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్, వైస్ చైర్మన్ బాధ్యతలు స్వీకరణ



సదాశివపేట ఫిబ్రవరి 18(జనం సాక్షి) సదాశివపేట మున్సిపల్ చైర్మన్ గా మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ గా రేణుక చిరు లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సదాశివపేట మున్సిపాలిటీనీ ఆదర్శ మున్సిపాలిటీగా మార్చుతామని అన్నారు. అనంతరం చైర్మన్ , వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ కలిసికట్టుగా ఉంటూ పట్టణ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. టిసిసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి. శివాజీ, నూతన కౌన్సిలర్ లు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌లో మంటలు

జనంసాక్షి ఫిబ్రవరి18 నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ శివారులో మెదక్ మార్గంలో ఉన్న డంపింగ్ యార్డ్ లో బుధవారం అక స్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో దట్టమైన పొగ అలుముకుంది.

ఈ విషయాన్ని గమనించిన పట్టణవాసులు ఏం జరుగుతుందోనని ఆందోళనకు గురయ్యారు.

పారిశ్రామిక వ్యర్థాలను తీసుకువచ్చి డంపింగ్ యార్డ్‌లో పడేసి గుట్టుచప్పుడు కాకుండా తగలబెడుతున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఇలాంటి అగ్ని ప్రమాదాలు పునరావతం కాకుండా చూడాలని పట్టణవాసులు కోరుతున్నారు

# నూతన కౌన్సిలర్‌కు ఘన సన్మానం



సదాశివపేట ఫిబ్రవరి 18( జనం సాక్షి) సదాశివపేట మున్సిపల్ ఎన్నికలలో 12 వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన పులి మామిడి మమత రాజులను ఇశ్రీతాబాద్ తాజా సర్పంచ్ బల్ రామ్ అనిత శ్రీనివాస్ తన అనుచర గణంతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ.. 12వ వార్డు కౌన్సిలర్ గా పులిమామిడి మమతను గెలిపించిన వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఇశ్రీతాబాద్ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్, ఉపసర్పంచ్ కట్టేగోస్ శ్రీనివాస్, వార్డ్ సభ్యులు అబ్దుల్ రషీద్, సయ్యద్ ఇర్ఫాన్,బల్ రామ్ రాములు, రమేష్,చేపల సహకార సంఘం అధ్యక్షులు గారకుర్తి రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దప్పు వెంకటేష్, కట్టేగోశే సునీల్, మర్పల్లి రాజ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జీరో లోపాలు - జీరో ప్రభావం అవగాహన కార్యక్రమం



సిద్దిపేట బ్యూరో,( జనం సాక్షి) సిద్దిపేట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమం ఆధ్వర్యంలో జీరో లోపాలు – జీరో ప్రభావం అవగాహన కార్యక్రమాన్ని పరిశ్రమల అభివృద్ధి కేంద్రం సిద్దిపేట నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల కోసం జీరో లోపాలు – జీరో ప్రభావం ధృవపత్రం యొక్క ప్రాధాన్యతపై విస్తృతంగా వివరించారు. నాణ్యమైన ఉత్పత్తుల తయారీ, వ్యయాల తగ్గింపు, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల సామర్థ్య పెంపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ పథకం ద్వారా పరిశ్రమలకు కలిగే ప్రయోజనాలను పాల్గొన్న వ్యాపారులకు వివరించారు.

కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరిశ్రమల అభివృద్ధి కేంద్రం మేనేజర్ మన్నె శిరీష, సహాయ నిర్వాహకుడు రాజు, పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమం జిల్లా సమన్వయాధికారులు శ్రీనివాస్, బసవయ్య, జాతీయ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల సంస్థ అధ్యాపకులు శరత్ , జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రతినిధి మాధవ్ రెడ్డి , జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు జిల్లా అభివృద్ధి నిర్వాహకుడు నిఖిల్ రెడ్డి పాల్గొన్నారు. జీరో లోపాలు జీరో ప్రభావం ధృవపత్రం ద్వారా పరిశ్రమల పనితీరు మెరుగుపడుతుందని, అంతర్జాతీయ స్థాయిలో పోటీ సామర్థ్యం పెరుగుతుందని వక్తలు తెలిపారు.

# చరిత్రను తిరగరాసిన ఛత్రపతి శివాజీ మహారాజ్

జడ్చర్ల, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):

**చరిత్ర పుటల్లో ఎందరో రాజులు ఉంటారు. కానీ కొందరు మాత్రమే ప్రజల గుండెల్లో దైవ సమానులుగా నిలిచిపోతారు. అలాంటి అరుదైన యుగపురుషుడు ఛత్రపతి శివాజీ మహారాజ్. భారతీయ చరిత్రలో ఎందరో రాజులు రాజ్యాలు ఏలారు, కానీ ఛత్రపతి శివాజీ మహారాజ్ మాత్రం కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్నారు. బానిసత్వపు సంకెళ్లలో మగ్గుతున్న జాతికి స్వరాజ్యం అనే మంత్రాన్ని ఉపదేశించి, ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేసిన మహోన్నత వ్యక్తి ఛత్రపతి శివాజీ మహారాజ్. నేడు శివాజీ జయంతి సందర్భంగా, ఆయన చూపిన బాటలో నేటి తరం నేర్చుకోవాల్సిన పాఠాలెన్నో ఉన్నాయి. నేడు శివాజీ జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం..**

**అసాధ్యమనే పదానికి తావులేదు:**
కేవలం 15 ఏళ్ల ప్రాయంలోనే రాయలేశ్వర్ ఆలయంలో స్వరాజ్య స్థాపన కోసం ప్రతిజ్ఞ చేసిన శివాజీ, అప్పటి అజేయమైన మొఘల్, ఆదిల్ షాహీ సామ్రాజ్యాలను ఎదిరించారు. ఆయన దగ్గర భారీ సైన్యం లేదు, కానీ పటిష్టమైన సంకల్పం ఉంది. కొండకోనల మధ్య నివసించే సామాన్య మావళీలను వీర సైనికులుగా తీర్చిదిద్ది, అసాధ్యమన్న కోటలను అధిరోహించారు.

**వ్యూహాత్మక మేధావి:**
శివాజీ యుద్ధ తంత్రం ప్రపంచ వ్యాప్తంగా నేటికీ మిలిటరీ అకాడమీలలో బోధించ బడుతోంది. శత్రువు బలాన్ని తన బలహీనతగా మార్చుకోవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. గెరిల్లా యుద్ధ తంత్రం ద్వారా పరిమిత వనరులతోనే అపారమైన శత్రు సైన్యాన్ని గజగజలాడించారు. ఇది నేటి కార్పొరేట్ ప్రపంచానికి స్మార్ట్ వర్క్ మరియు 'వ్యూహరచన'లో గొప్ప పాఠం.

**నైతికతే అసలైన బలం:**
యుద్ధంలో గెలవడమే లక్ష్యంగా కాకుండా, గెలిచిన తర్వాత కూడా 'ధర్మాన్ని' కాపాడటం శివాజీ గొప్పతనం. శత్రువుల మహిళలను కూడా తల్లిలా భావించి, వారికి సగౌరవంగా పంపించిన ఉదంతాలు ఆయన శీలానికి నిదర్శనం. ఆయన రాజ్యంలో స్త్రీలకు అత్యున్నత గౌరవం ఉండేది. లంచగొండితనంపై ఆయన ఉక్కుపాదం మోపారు.

**భారత నౌకాదళ పితామహుడు:**
విదేశీ శక్తులు సముద్ర మార్గం ద్వారా భారత్‌లోకి ప్రవేశిస్తున్నాయని 17వ శతాబ్దంలోనే గుర్తించిన దార్శనికత శివాజీది.



అందుకే తీర ప్రాంత రక్షణ కోసం పటిష్టమైన కోటలను, స్వదేశీ నౌకాదళాన్ని నిర్మించారు. అందుకే శివాజీని ఫాదర్ ఆఫ్ ఇండియన్ నేవీ అని సగర్వంగా పిలుచుకుంటాం.

**శివాజీ అంటే ఒక సిద్ధాంతం:**
శివాజీ మహారాజ్ అంటే కేవలం ఒక వ్యక్తి కాదు, అది ఒక సిద్ధాంతం. అన్యాయాన్ని ఎదిరించడం, సొంత లాభం కంటే దేశం గొప్పదని భావించడం, క్రమశిక్షణతో కూడిన నాయకత్వం ఆయన మనకు అందించిన ఆస్తి. ఆ మహావీరుని ఆశయాలను మన నిత్యజీవితంలో ఆచరించడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి.

# ఎగ్ కార్ట్ తోపుడుబండి పంపిణీ

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి : జూపల్లి భాస్కరరావు




వెల్దండ ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ పేదరిక నిర్మూలన సంస్థ మరియు ఎన్ఇసిసి (నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ) తెలంగాణ జనరల్ సెక్రటరీ పౌల్ట్రీ ఫారం జూపల్లి భాస్కరరావు, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పోతేపల్లి సర్పంచ్ తగుళ్ళ కొండల్ యాదవ్ ఆధ్వర్యంలో పోతేపల్లి గ్రామానికి చెందిన ముంత మల్లేష్ కు రూ.70 వేల రూపాయల విలువగల ఎగ్ కార్ట్ బండిని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ యువకులలో ఆర్థిక పరిస్థితులు , సామాజిక భద్రత దిశగా పౌష్టికాహారం అందించే లక్ష్యంతో గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఎగ్ కాట్ తోపుడు బండ్లను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా, యువత తమ సొంత కాళ్లపై నిలబడి, వ్యాపారంతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలని ఉద్దేశంతో ఎగ్ కార్ట్ బండిని పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కలపల్లి రామచంద్రరావు, భాస్కర్ రావు యువసేన అధ్యక్షుడు ఎమ్మెల్యే సిరాజ్, సీమర్ల సత్యం యాదవ్ ,గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25న ఉచిత కంటి ఆపరేషన్ చికిత్స శిబిరం



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 18 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 25న బుధవారం నాడు ఉదయం 9నుండి 12గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొత్త బాలాజీ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం లోని గదినెంబర్ 102లో కంటిశిబిరం ఉదయం 9 నుండి 12గంటల వరకు వచ్చిన రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు, సాధారణ పరీక్షలు నిర్వహించి, అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గలవారికి ఉచితంగా కంటిఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు. రోగులు ముందుగా బి.పి, షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంటతెచ్చుకోవాలనితెలిపారు. ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమవెంట తెచ్చు కోవాలని తెలిపారు. వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు వీడ్కోలు




శ్రీరంగాపురం ఫిబ్రవరి 18 జనం సాక్షి
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల యందు విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ప్రథమ సంవత్సరము విద్యార్థిని విద్యార్థులకు అందరూ కలిసి సీనియర్లకు అయినా ద్వితీయ సంవత్సరము విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు అందరూ కళాశాలలోని ప్రత్యేకతలను గురించి ఉపన్యాసించారు. కళాశాల ప్రిన్సిపల్ గారైన ఈజే మోసెస్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి ఈ నెలలో ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలకు 25.02.2026 కోసం సబ్జెక్టుల వారీగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఏ రోజు ఏ సబ్జెక్టుకు ఎంత సమయం కేటాయించాలో అలా కేటాయించుకొని శ్రద్ధగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో ఉపన్యాసకులు విద్యార్థులకు పరీక్షలోని మెలికలను స్ఫూర్తినీ నింపారు. కళాశాలలోని అధ్యాపకులు పి గోపాల్ తెలుగు సబ్జెక్టులు ప్రిపరేషన్ టు పరీక్షల్లో 60 మార్కులకు పైగా సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పెన్నులను బహుమతిగా ఇచ్చి ప్రోత్సహించారు. అదేవిధంగా అధ్యాపకులు శ్రీ వెంకటకృష్ణ ఫిజిక్స్ వారు ప్రథమ సంవత్సరము విద్యార్థులకు పరీక్ష ప్యాక్స్ పెన్నులను బహుమతిగా ఇచ్చారు. చివరిగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం కళాశాలలో విద్యా సంవత్సరం మొత్తము మధ్యాహ్నం భోజనం కార్యక్రమంలో ప్రముఖ పాత్ర పోషించిన వెంకటన్న,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు ల్యాబ్ అసిస్టెంట్ సాజిద్దు ప్రిన్సిపల్ అధ్యాపకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) - పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తు ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది అని అన్నారు. ఈ మాసంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



## పార్వతీ పరమేశ్వర కళ్యాణోత్సవం

### --కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

చిన్నశంకరంపేట:ఫిబ్రవరి 18(జనం సాక్షి )
చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని సోమేశ్వర ఆలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం పార్వతి పరమేశ్వర కళ్యాణం వైభవంగా వేద పండితులైన శివప్రసాద్, సంతోష్ పంతులు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ దంపతులు, రాజేశ్వర్ దంపతులు కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు, లక్ష్మారెడ్డి, భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోహిత్ మృతితో మెదకలో విషాదఛాయలు




మెదక్, ఫిబ్రవరి 18( జనం సాక్షి ): మెదక్ జిల్లాలోని కొల్చారం సమీపంలో వి వి సిల్క్స్ యజమాని రోహిత్ మృతితో మెదక్ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద స్థలి నుంచి రోహిత్ మృతదేహాన్ని తీసుకువచ్చి మెదక్ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతిరాజ్ మెదక్ కౌన్సిలర్లు ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## మనస్థాపంతో భార్య ఆత్మహత్య

అమీన్పూర్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) : భార్య భర్తలు గొడవ పడడంతో మనస్థాపానికి గురై భార్య ఆత్మహత్య చేసుకున్న సంఘటన అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో చోటు చేసుకుంది. అమీన్పూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ కోనసీమ జిల్లా ఆలవరం మండలం కోటూరుపాడుకు చెందిన కాండ్రేగుల వెంకటేశ్వరరావు భార్య కాండ్రేగుల దుర్గా (40) తో కలిసి 25 ఏళ్ల క్రితం బతుకుదెరువు కోసం బీరంగూడ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొంతకాలంగా భార్యాభర్తలు చీటికిమాటికి గొడవ పడుతున్నారు. మంగళవారం ఉదయం జరిగిన గొడవతో మనస్థాపానికి గురైన దుర్గా భర్త పిల్లలు డ్యూటీలకు వెళ్లిన తర్వాత ఇంట్లో ని పడక గదిలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సాయంత్రం ఇంటికి వచ్చిన భర్తకి భార్య కనిపించలేదు. పడకగది తలుపు మూసి ఉండడంతో స్థానికుల సహాయంతో పగలగొట్టి చూడగా అతని భార్య దుర్గా ఆత్మహత్య చేసుకుని ఫ్యాన్ కి వేలాడుతూ ఉంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తుర్కలపల్లి గ్రామంలో గ్రామ సభ

కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 18,(జనంసాక్షి): నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ లో గ్రామసభ నిర్వహించిన సర్పంచ్ లత శేఖర్ రెడ్డి. అనంతరం ఎన్నికలలో గెలుపొందిన వార్డ్ మెంబెర్స్‌కి ఒక శాఖ కేటాయించారు. తుర్కలపల్లి గ్రామ అభివృద్ధి తోడ్పాటు సహకరిస్తాం అని ,మాకు కేటాయించిన శాఖల కి సరిఅయిన పద్దతిలో నిర్వహిస్తాం అని వార్డ్ మెంబర్ లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువత,మహిళలుపాల్గొన్నారు.





# టియుడబ్ల్యూజేఐ జేయు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):
నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కొన్ని మండలాల జర్నలిస్టులు అక్రిడేషన్ దరఖాస్తు చేసుకునేందుకు ఆన్లైన్లో ప్రయత్నించగా రంగారెడ్డి జిల్లాలో ఆ మండలాలను కలిపినట్లు చూపిస్తుందని దీనివల్ల దరఖాస్తు చేసుకునే జర్నలిస్టులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎదురవుతున్నాయని, వెంటనే ఆయా మండలాలను నాగర్ కర్నూలు జిల్లాకు మార్చి విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ, టి యు డబ్ల్యూ జే ఐ జేయు జర్నలిస్ట్ యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భగవత్ సంతోష్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన మండలాలను రంగారెడ్డి జిల్లాలో కలపడం వల్ల అక్రిడేషన్ కోసం దరఖాస్తులు పెట్టుకోవడం లోనే కాకుండా ఆ తర్వాత కూడా పలు సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వెంట నే పరిశీలించి నాగర్ కర్నూలు జిల్లాకు ఆయా మండలాలను కలిపి విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా సమస్య పరిష్కరిస్తానని కలెక్టర్ భగవత్ సంతోష్ హామీ ఇచ్చారు. అనంతరం డిపిఆర్ఓ కిరణ్ కుమార్ ను కలిసి అక్రిడేషన్ల అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే ఐజేయు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి విజయకుమార్, ఆర్ సురేష్ కుమార్ లు మాట్లాడుతూ అక్రిడేషన్ల జారీలో పారదర్శకత ఉండాలని ఇలాంటి ఒత్తిడి లకు లొంగి అనర్హులకు అవకాశం కల్పించడంతోపాటు నిజమైన జర్నలిస్టులకు ఇబ్బంది కలిగే పరిస్థితి రాకుండా చూడాలని కోరారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేప్పుడు చిన్నచిన్న పొరపాట్లు జరిగే అవకాశాలు ఉంటాయని అలాంటప్పుడు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని చెప్పకుండా వాటిని సరి చేసుకు నేందుకు అవకాశం కల్పించాలని కూడా కోరారు. జిల్లాలోని అన్ని పత్రికల స్టాఫ్ రిపోర్టర్లతో సమావేశం నిర్వహించి అక్రిడేషన్ల జారీకి సంబంధించి విధి విధా నాలు ముందుగానే తెలియచేయాలని ఏ పత్రికకు ఎన్ని అక్రిడేషన్లు కార్డు లు వస్తాయన్న విషయాన్ని కూడా స్పష్టత ఇవ్వాలని విజయ్ కుమార్ ఆర్ సురేష్ కుమార్ లు కోరారు. కలెక్టర్ డి పి ఆర్ ఓ లను కలిసిన వారిలో నేషనల్ కౌన్సిల్ సభ్యులు సుదర్శన్ రెడ్డి, కర్ణయ్య, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, ప్రభాకర్, రాష్ట్ర నాయకులు శ్యామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, పందిరి శ్రీధర్, పట్టాభి, జర్పుల రవీందర్, ఎండి మోబిన్ అహ్మద్ ఖాన్, ఎస్ఎస్ బాబు, రమణకుమార్, ప్రసాద్, నాగర్ కర్నూల్ కమిటీ ఉపాధ్యక్షులు రాం ప్రసాద్, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# దాడి చేసిన వారికి 14 రోజుల రిమాండ్ విధింపు

రేవల్లి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)
గోపాల్ పేట మండలంలోని పోలికే పాడు గ్రామానికి చెందిన పిచ్చుకుంట్ల వెంకటేష్ ను వారి పాలివారైన పిచ్చుకుంట్ల ఆంజనేయులు, పిచ్చుకుంట్ల చెనరాయుడు, పిచ్చుకుంట బాలరాజులు ముగ్గురు కలిసి తేదీ 3-2-2026 రోజున గోపాల్ పేట్ మండల కేంద్రంలో ఓ హోటల్లో దాడి చేసి కొట్టిన సంఘటనలో కేసు నమోదు కాగా బుధవారం ఇరువురిని వనపర్తి జడ్జి ముందు హాజరు పరచగా, ముగ్గురికి 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ విధించినట్లు గోపాల్ పేట ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్, జెసిబి పట్టివేత

**- ఏదుల ఎమ్మార్వో ఆదేశాల మేరకు కేసు నమోదు**

రేవల్లి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)
ఏదుల మండలంలోని తుర్కదిన్నె వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని ఉదయం 11 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం అందడంతో ఏదుల ఎమ్మార్వో మల్లికార్జున్ ఆదేశాల మేరకు ఏదుల మండల రెవెన్యూ గిర్దావరి గోగుల వరుణ్, జిపిఓ మిద్దె లక్ష్మీ తుర్కదిన్నె వాగు దగ్గరికి వెళ్లగా అక్కడ అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏదుల గ్రామానికి చెందిన కేత్మాల జయప్రకాష్ తండ్రి పర్వతాలు కు చెందిన జెసిబి, వీరపాగ నాగమ్మ భర్త వెంకటయ్య కు చెందిన ఒక ట్రాక్టర్ ను పట్టుకొని ఇరువురుపై కేసు నమోదు చేసినట్లు గోపాల్ పేట ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు.

# ఓడిపోయామని అధైర్యం వద్దు.. కౌన్సిలర్లతో సమానంగా ప్రాధాన్యత

**ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి శివసేన రెడ్డి**

పెబ్బేరు ఫిబ్రవరి 18 (జనం సాక్షి)
ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపాలైన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఎవరు అధైర్య పడొద్దని ప్రస్తుతం గెలిచిన కౌన్సిలర్లతో పాటే మీకు ప్రాధాన్యత ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , డిసిసి అధ్యక్షులు శివసేనరెడ్డి భరోసా ఇచ్చారు పెబ్బేరు మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా బాధ్యతలు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు సుమిత్ర ఎల్లారెడ్డి స్వీకరించారు. పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో సన్మానించి అభినందించారు. పట్టణంలో అన్ని వార్డుల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఊరేగింపును నిర్వహించారు. మొదట ఊరేగింపునకు హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి డిసిసి శివసేన రెడ్డి గజమాలతో సత్కరించి పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా తో డప్పు వాయిద్యాల మధ్యన నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుభాష్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టిన భారీ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కోలాహలంగా బయలుదేరారు. మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. దాంతో పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్గా అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ గా సుమిత్ర ఎల్లారెడ్డి గార్లు పదవి బాధ్యతలు చేపట్టారని వారు పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి పల్లెలను పట్టణాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తుందని అన్నారు. పెబ్బేరు పట్టడానికి సంబంధించిన 30 పడకల



ఆసుపత్రి, రోడ్డు విస్తరణ, సంత స్థల వివాదం, సీసీ రోడ్లు, వీధిలైట్లు, లాంటి అనేక మౌలిక వసతులపై దృష్టి సారించి కేవలం సంవత్సరంలో పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, మహిళలు, కార్యకర్తలు యువకులు, పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుటుంబానికి మాదిగల ఐక్యవేదిక ఆర్థిక సహాయం

వెల్దండ ఫిబ్రవరి 18 (జనం సాక్షి):
వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన తాండ్ర బాలయ్య ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. బుధవారం వెల్దండ మండల మాదిగల ఐక్యవేదిక సభ్యులు బాలయ్య దశదిన కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుప్పగండ్ల గ్రామానికి చెందిన ఊర వెంకటయ్య మరణించడం జరిగింది. అతని కుటుంబాన్ని కూడా 3000 వేల రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగల మండల ఐక్యవేదిక అధ్యక్షులు దూళ్ళ సామేల్, బైరాపూర్ ఉపసర్పంచ్ లక్ష్మీదేవి జంగయ్య, వ్యవస్థాపక అధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి మల్లేష్ , కార్యదర్శి శివప్రసాద్, మీడియా కన్వీనర్ దండు జగన్, ప్రచార కార్యదర్శి నల్లాల జంగయ్య, పోతేపల్లి డీలర్ వెంకటయ్య, సాయికుమార్, గోపాలమిత్ర బాలు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాన్ని కలిసికట్టుగా అభివృద్ధి చెడుకుందాం

**గ్రామ సభలో సర్పంచ్ రుద్ర గాయత్రి**

మునిపల్లి, పిబ్రవరి 18( జనం సాక్షి )
గ్రామాన్ని కలిసికట్టుగా అభివృద్ధి చెడుకుందాంమని చిన్న చెల్మెడ సర్పంచ్ రుద్ర గాయత్రి పేర్కొన్నారు.బుధవారం మునిపల్లి మండలంలోని చిన్న చెల్మెడ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రుద్ర గాయత్రి కృష్ణ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుద్రకృష్ణ ఉప సర్పంచ్ రాములు,వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు కమ్మరి నర్సిములు, యూత్ అధ్యక్షులు, నాయకులు గాజుల బాలకిష్టయ్య పంచాయతీ సెక్రటరీ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



# పోలీస్ గేమ్స్ రెఫరీగా ఎంపికైన కిరణ్ నాయక్

ఊరుకొండ ఫిబ్రవరి 18, (జనం సాక్షి)
తెలంగాణ పోలీస్ గేమ్స్, స్పోర్ట్స్ మీట్స్- 2026కి రెఫరిగా కరాటే మాస్టర్ కిరణ్ నాయక్ ఎంపికయ్యారు. నేటి నుండీ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టెడియంలో జరిగే తెలంగాణ పోలీస్ గేమ్స్ (పెన్కాక్ సిలాట్) కి రెఫరిగా ఊర్కొండ పేట గ్రామ పంచాయితీ రాగూర్ తాండకు చెందిన సీనియర్ కరాటే మాస్టర్ కిరణ్ నాయక్ ఎంపిక కావడం జరిగింది. పోలీస్ గేమ్ రెఫరిగా ఎంపికైనా మాస్టర్ కిరణ్ నాయక్ ను నాగర్ కర్నూల్ జిల్లా కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి , పెన్కాక్ సిలాట్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దుర్గా సతీష్ అభినందించారు.






# ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 18 (జనం సాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలంలో ఏర్పాటు చేసిన అలంపూర్ కు చెందిన మహాత్మా జ్యోతి పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ వుమెన్స్ డిగ్రీ కాలేజ్‌లో నిర్వహించిన 2వ వార్షికోత్సవ వేడుకలకు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఎస్పీ కి ఘన స్వాగతం పలికారు.వార్షికోత్సవ సభను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే ముందుగా మనం మనల్ని అభివృద్ధి చేసుకోవాలి. నేటి విద్యార్థులే రేపటి భారతదేశ భావి పౌరులు" అని ఆయన తెలిపారు. విద్యార్థినిలు ప్రస్తుత పరిణామాలపై అవగాహన పెంపొందించుకోవాలని, కరెంట్ అఫైర్స్‌పై పట్టు సాధించాలని సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి అవసరమైన పత్రికలు, పుస్తకాలు అందుబాటులో ఉంచేలా స్థానిక ఎస్.ఐ ద్వారా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.లక్ష్యం స్పష్టంగా ఉండాలి, క్రమశిక్షణతో కృషి చేయాలి,అప్పుడు విజయం తప్పకుండా మీ ముందుకు వస్తుందని విద్యార్థినిలకు ప్రేరణనిచ్చారు. ఉన్నత విద్యను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా సైబర్ సెక్యూరిటీ విభాగం,షీ టీమ్స్,భరోసా కేంద్రం, కళాబృందం ప్రతినిధులు విద్యార్థినిలకు సైబర్ భద్రత, మహిళా రక్షణ, చట్టపరమైన హక్కులపై సంక్షిప్త అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ప్రత్యేక అధికారి బి. ఉసేనప్ప,సహాయ ప్రిన్సిపల్ ఏ.టి.పి. కే. పుష్పాంజలి,ధరూర్ ఎస్సై నందికర్,షీ టీమ్ ఎస్సై వెంకటస్వామి, భరోసా ఎస్సై తారక, సైబర్ క్రైమ్ సిబ్బంది, కళాబృందం, షీ టీం సిబ్బంది, ధరూర్ సర్పంచ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మశుద్ధికి మార్గం.. పవిత్ర రంజాన్ మాసం

**నెలవంక రాకతో మొదలైన రంజాన్ శోభ**
**నేటి నుంచి ముస్లింల ఉపవాస దీక్షలు ప్రారంభం**
**క్రమశిక్షణ, దాతృత్వానికి వేదికగా పవిత్ర మాసం**



జడ్చర్ల, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పవిత్ర రంజాన్ మాసం నేటి నుంచి ప్రారంభం కానుంది. గురువారం ఆకాశంలో నెలవంక దర్శనమివ్వడంతో, ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 9వ నెల అయిన రమదాన్ మొదలైనట్లు మత పెద్దలు ప్రకటించారు. దీంతో పవిత్ర రంజాన్ మాసం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ముస్లిం సోదరులు ఎంతో నిష్ఠతో పాటించే ముప్పై రోజుల కఠోర ఉపవాస దీక్షలకు అంకురార్పణ జరిగింది. మసీదులు తరావీహ్ ప్రార్థనలతో ప్రతిధ్వనిస్తుండగా మసీదులు రంజాన్ శోభతో కళకళలాడుతున్నాయి. ఈ పవిత్ర మాసం సందర్భంగా నిర్వహించే వేడుకలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలపై ప్రత్యేక కథనం.

**ఆత్మశుద్ధి ప్రక్రియ:**
రంజాన్ అంటే కేవలం ఆహార పానీయాలను వదిలిపెట్టడం మాత్రమే కాదు, అది ఒక సంపూర్ణ ఆత్మశుద్ధి ప్రక్రియ అని భక్తులు విశ్వసిస్తారు. మనిషిలోని కోపం, అసూయ, స్వార్థం వంటి దుర్గుణాలను విడనాడి, దైవచింతనలో గడపడమే ఈ మాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. సూర్యోదయానికి ముందే చేసే సహర్, సూర్యాస్తమయం తర్వాత నిర్వహించే ఇఫ్తార్ విందులు కుటుంబ సభ్యుల మధ్య, స్నేహితుల మధ్య అనుబంధాలను మరింత బలపరుస్తున్నాయి.

**కఠోర దీక్ష - మానవత్వం:**
ముస్లింలు ఈ నెలలో పాటించే ఐదు ప్రధాన సూత్రాల్లో జకాత్ అనబడే దానగుణం అత్యంత కీలకమైనది. రోజంతా ఉపవాసం ఉండటం ద్వారా ఆకలి బాధ ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరూ స్వయంగా గ్రహిస్తారు. తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు పంచడం ద్వారా సమాజంలో ఆర్థిక సమానత్వానికి బాటలు వేస్తారు. ఎండను, దాహాన్ని తట్టుకుంటూ సాగించే ఈ కఠోర దీక్ష మనిషికి అపారమైన సహనాన్ని నేర్పుతుంది. ప్రతి మనిషి తనలోని అహంకారాన్ని చంపుకుని, తోటి మనిషికి సాయపడటమే అల్లాహ్ ఇచ్చే అసలైన సందేశమని మత పెద్దలు చెబుతున్నారు.

**మత సామరస్యానికి వేదిక:**
రంజాన్ మాసం కేవలం ఒక మతానికి పరిమితం కాకుండా లౌకికవాదానికి అద్దం పడుతుంది. ఇఫ్తార్ విందుల్లో అన్ని మతాల వారు పాల్గొని సోదరభావాన్ని చాటుకోవడం మన దేశ సంస్కృతికి చిహ్నంగా నిలుస్తుంది. గంగా-జమునా తెహజీబ్ సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ వేడుకలు సాగుతున్నాయి. ఈ పవిత్ర మాసం ప్రతి ముస్లిం ఇంట్లో సుఖశాంతులు నింపాలని ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారు.

**సందడిగా జడ్చర్ల పట్టణం:**
రంజాన్ నెల ప్రారంభంతో జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్లు సందడిగా మారాయి. ముఖ్యంగా పట్టణంలోని మజీదులు, ముస్లిం కాలనీలు విద్యుత్ దీపాలతో కళకళలాడుతున్నాయి. ప్రఖ్యాత హలీమ్, ఖర్జూరం, వివిధ రకాల పండ్ల విక్రయాలు జోరందుకున్నాయి. మసీదుల వద్ద భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ముదిరాజ్ సంఘం పాలాభిషేకం

జడ్చర్ల, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ముదిరాజ్ సామాజిక వర్గానికి రెండు మేయర్, ఐదు మున్సిపల్ చైర్మన్ పదవులతో పాటు పలు వైస్ చైర్మన్ స్థానాలను కేటాయించడంపై జడ్చర్ల ముదిరాజ్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం సిగ్నల్ గడ్డ కూడలిలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చిత్ర పటానికి మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం కృతజ్ఞత పూర్వకంగా కాకుండా, రాబోయే స్థానిక ఎన్నికల దృష్ట్యా ముదిరాజ్ సామాజిక వర్గ రాజకీయ ఐక్యతను చాటి చెప్పేలా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేణుక ముదిరాజ్, లక్ష్మమ్మ ముదిరాజ్, కరీం ముదిరాజ్, మధుసూదన్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, మన మహాసభ నాయకులు బత్తుల నర్సింలు ముదిరాజ్, గుండెమోని శేఖర్ ముదిరాజ్, అనుప కృష్ణయ్య ముదిరాజ్, కిషన్ ముదిరాజ్ లతో పాటు ముదిరాజ్ సోదరులు పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు.

# కాంగ్రెస్‌తోనే జహీరాబాద్ అభివృద్ధి సాధ్యమని నిరూపించిన ప్రజలు

**- రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి**



జహీరాబాద్, ఫిబ్రవరి 18( జనం సాక్షి) : కాంగ్రెస్ పార్టీతోనే జహీరాబాద్ పట్టణ పట్టణాభివృద్ధి సాధ్యమని నమ్మి, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కి జహీరాబాద్ ప్రజలు కట్టబెట్టారని రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్‌రెడ్డి పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ జహీరాబాద్ ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని,అభివృద్ధి, పారదర్శక పాలన కోసం ప్రజలు కాంగ్రెస్‌పై ఉంచిన నమ్మకానికి ఇది ప్రతీకన్నారు. ఈ ఎన్నికలకు పార్లమెంట్ ఇంచార్జిగా మంత్రి అజారుద్దీన్, కో-ఆర్డినేటర్ మహమ్మద్ ఫహీమ్ ఖురేషి,పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శెట్కార్ మార్గదర్శకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగడం వల్లే మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోగలిగామని వివరించారు. ఈ అద్భుత విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చంద్రశేఖర్,మాజీ టీజీఐడిసి చైర్మన్ మహ్మద్.తన్వీర్,ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతర ఆదాయం రూ.87.56 లక్షలు

పాపన్నపేట, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. మహాశివరాత్రి జాతర హుండీ లెక్కింపును బుధవారం గోకుల్ ఫంక్షన్ హాల్ లో చేపట్టారు. 29 రోజుల హుండీ ఆదాయం రూ.39.87.178 కాగా ఒడిబియ్యం,తలనీలాలు,,ప్రత్యేక దర్శన టికెట్లు,లడ్డు,పులిహోర విక్రయ సేవాల ద్వారా దేవస్థానానికి రూ.87.56.265 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ వీరేశం తెలిపారు. 2025 కంటే 2026 లో ఆదాయం రూ.26.06.031ఎక్కువగా వచ్చింది. ఈసందర్భంగా దేవాదాయ శాఖ ప్రత్యేక అధికారి చంద్రశేఖర్,శ్రీ వెంకట అన్నమాచార్య సేవా సమితి సభ్యులు మమతా రెడ్డి,ఆలయ సిబ్బంది శ్రీనివాస్,నరేష్,,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వపాలనపై పట్టుకోసం



పాపన్నపేట, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): పాపన్నపేట మండలంలో గ్రూప్ వన్ శిక్షణ అధికారుల బృందం పర్యటించింది.బుధవారం మల్లంపేటలో ఆరుగురు గ్రూప్ వన్ శిక్షణ అధికారులు విజయ్ కుమార్,ప్రియాంజలి,ఆంజనేయులు,శాంతన్ కుమార్ రెడ్డి,ఫాహిమిన ఫైజ్,సాయి కమల్ .. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాలన,అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల,గ్రామపంచాయతీ కార్యాలయం,పల్లె దవాఖానా,డంపింగ్ యార్డు,వివిధ కార్యాలయల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ విష్ణువర్ధన్,ఏపీఓ మహిపాల్ రెడ్డి,గ్రామ సర్పంచ్ పుట్టి పద్మ,పంచాయతీ కార్యదర్శి శేఖర్ తదితరులు ఉన్నారు.

## సహకారంతో అభివృద్ధి చేద్దాం



పాపన్నపేట, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): ప్రజలందరి సహకారంతో మండల కేంద్రం పాపన్నపేటను అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వార్డు లోని మదిరే కొత్తపల్లిలో నూతన బోరు వేశామన్నారు. విద్యుత్ దీపాల పనులు కొనసాగుతున్నాయన్నారు. త్రాగునీరు,పారిశుద్ధ్యం,వీధి దీపాలు,గ్రామ అభివృద్ధి అంశాలపై పాలకవర్గం చర్చించి పలు తీర్మానాలను చేసింది. ఈసందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి నయీమ్,ఉపసర్పంచ్ సద్దామ్ హుస్సేన్,వార్డు సభ్యులు శ్రీను,దుర్గయ్య,రాజు,దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈ - అడ్వాన్స్‌లో ఏకలవ్య కల్వకుర్తి గురుకుల విద్యార్థుల ప్రతిభ

వెల్దండ ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : జేఈఈ మెయిన్ -2026 మొదటి విడత పరీక్షా ఫలితాల్లో తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ కల్వకుర్తి కి చెందిన విద్యార్థులు గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలను సాధించారు. గత సంవత్సరం ఇద్దరు ఎన్ఐటిలో సీటు సాధించారని, ఈ ఏడాది జేఈఈ (అడ్వాన్స్ డ్ ) పరీక్షలో 10 మంది విద్యార్థులు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ సుమన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కోడం భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు అత్యధిక పర్సంటైల్ సాధించి, తమ కుటుంబ పేదరికం విజయానికి అడ్డంకి కాదని నిరూపించారు. ఇందులో కొర్ర సాయి చరణ్ 84.62 పర్సంటైల్, ఇస్లావత్ రాజశేఖర్ 78.66, కేతావత్ మోహన్ 78.29, ముడావత్ గణేష్ 75.26 మరియు మొత్తం పదిమంది జేఈఈ (అడ్వాన్స్ డ్ ) మెయిన్స్‌లో అర్హత సాధించినందుకు విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

## పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన



మల్దకల్ ఫిబ్రవరి 18 (జనంసాక్షి)
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మల్దకల్ కేజీబీవీ,కుర్తి రావులచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన కార్యక్రమం జరిగినది. ఇందులో భాగంగా బుధవారం జిహెచ్ఎం నరసింహస్వామి శ్రీనివాసులు, విష్ణు,క్రాంతి కుమార్,భరత్, జాకీర్ హుస్సేన్ అంతర్గత మార్కుల పరిశీలన చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టాలెంట పరీక్షలు విద్యార్థుల నేపయానికి ఉపయోగపడతాయి

తూప్రాన్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి):
టాలెంట్ పరీక్షలు విద్యార్థులు నైపుణ్యానికి ఉపయోగపడతాయని మనోహరబాద్ ఎంఈఓ వెంకటస్వామి తెలిపారు. మండల ప్రభుత్వ పాఠశాల 8 మరియు 9 వ తరగతి చదివే విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనోహరబాద్ నందు టాలెంట్ పరిక్షలు పాల్గొని బహుమతులు అందజేసిన సందర్భంగా మాట్లాడారు. మండల లోని వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి ప్రథమ బహుమతి మనీషా ద్వితీయ బహుమతి పి. వైష్ణవి( 9 వ తరగతి )తృతీయ బహుమతి తరుణ్ (9 వ తరగత) కళ్ళకల్ పొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# 108 అంబులెన్స్ సేవలు అమోఘం

**వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ**



వీపనగండ్ల ఫిబ్రవరి 19 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్స్ వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా కేక్ కట్ చేసి వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ శిల్ప పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు 108 అంబులెన్స్ ఉపయోగపడుతుందని ఆపదలో రోగులను తక్షణమే వైద్యం చేయాడానికి తీసుకుపోయి కాపాడడం జరుగుతుందని అన్నారు.ఈ సంవత్సర కాలంలో అనేక కేసులు 108 అంబులెన్స్ లో తీసుకుపోయి ప్రాణాలు రక్షించడం జరిగిందని ఈఎంటి టెక్నీషియన్ సుకుమార్ రాములు తెలిపారు. సంవత్సర కాలంలో మొత్తం కేసులు 922 రాగా అందులో ప్రెగ్నెన్సీకి సంబంధించి 275 కాగా మెడికల్ సంబంధించిన కేసులు 647 రావడం జరిగిందని అలాగే ప్రధానంగా గుండె జబ్బు పురుగుమందు పాయిజన్ లాంటి పాముకాటు, గుండె నొప్పి ని తక్షణ వైద్యం అందించడం జరిగిందని తెలియజేశారు. మారుమూల ప్రాంతమైన వీపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రం ద్వారా భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలు 108 అంబులెన్స్ ద్వారా అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ అంబులెన్స్ను ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సంవత్సర క్రితం ప్రారంభం చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు సిబ్బంది తెలిపారు. డ్రైవర్స్ మైనుద్దీన్ ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రూ:43 లక్షలతో రేజింతల్ పాఠశాలకు మరమ్మతులు

**ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికే మహీంద్రా చొరవ**

**మహీంద్రా జనరల్ మేనేజర్ వి ఎస్ రామ్**



న్యాల్ కల్, ఫిబ్రవరి 18, (జనం సాక్షి) : ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసి, విద్యాభివృద్ధికి తమవంతుగా కృషి చేసేందుకే మహీంద్రా అండ్ మహీంద్రా, ట్రాక్టర్ షోరూమ్ కర్మాగారం జహీరాబాద్ జనరల్ మేనేజర్ వి ఎస్ రామ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రేజింతల్ లోని జిల్లా పరిషత్, ప్రాథమిక, ఉర్దూ మాధ్యమ పాఠశాలలో రూ:43 లక్షలతో చేపట్టిన పనులను ప్రారంభించారు. స్థానిక మండల విద్యాధికారి మారుతి రాథోడ్, ఎస్సై సుజిత్ లతో కలిసి పనులను ప్రారంభించారు. విద్యార్థునుల సౌకర్యార్థం పాఠశాలలో ఏర్పాటు చేసిన పలు సౌకర్యాలను పరిశీలించారు. ప్రైవేట్ బడులకు దీటుగా, ప్రభుత్వ బడుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థునులు శ్రమించి, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని, మెరుగైన సమాజం కోసం విద్యార్థునులు, యువత తపించాలని మార్గదర్శనం చేశారు. సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి జహీరాబాద్ మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగారం నిరంతరం కృషిచేయునట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కర్మాగారం సిబ్బంది ప్రశాంత్, శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్నాథ్, షఫీయా, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, స్థానిక అధికార, విపక్ష పార్టీ శ్రేణులు అరుణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంత ఎత్తు ఎదిగిన క్రమ శిక్షణే ప్రధానం




**హద్నూర్ కళాశాల ప్రిన్సిపల్ సదాలక్ష్మి**

**ఉత్సాహంగా, ఉల్లాసంగా విద్యార్థునుల వీడ్కోలు సభ**




న్యాల్ కల్, ఫిబ్రవరి 18, (జనం సాక్షి) : ఉన్నతమైన విద్య, కీలకమైన పదవులు, అధికారాలు సాధించినప్పటికిని కేవలం ప్రధానమైనది క్రమశిక్షణేనని, ఎదుటి వారిపట్ల గౌరవ మర్యాదలు చూపని వ్యక్తులను సమాజంలో గుర్తింపు ఉండదని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సదాలక్ష్మి విద్యార్థునులకు మార్గదర్శనం చేశారు. బుధవారం కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థునులు రెండో సంవత్సరం విద్యార్థునులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉన్నతమైన వ్యక్తిత్వంతో ముందుకు సాగాలని, మెరుగైన సమాజం కోసం నిరంతరం కృషి చేయాలని, రానున్న ఇంటర్ తుది పరీక్షలు మెరుగైన ఫలితాలు సాధించాలని ప్రిన్సిపల్ విద్యార్థునులకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన పలువురు విద్యార్థునులు ఆట పాటలతో ఆడి పాడి సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాలకు చెందిన అధ్యాపకులు రాజాసింగ్, జగదీశ్వర్, అర్జున్, శ్రీనివాస్, యాదగిరి, స్వర్ణలత, కవిరాజు, సిద్దయ్య, సోనీ, బాలరాజు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

**అభినందించిన జిల్లా కలెక్టర్**

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 19 (జనం సాక్షి) రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ప్రత్యేక అవసరాల గల విద్యార్థులను జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అభినందించారు. బుధవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన జిల్లాకు చెందిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు.

హైదరాబాద్ లోని దోమలగూడ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఈనెల 17న సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాకు చెందిన విష్ణు లాంగ్ జంప్‌లో మొదటి స్థానం, షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించి విశేష ప్రతిభ చూపించారు. నిఖిత క్యారమ్స్‌లో, షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించింది. వినయ్ కుమార్, విజయేంద్ర రన్నింగ్ విభాగంలో రెండో స్థానం సాధించి జిల్లాకు పేరు తెచ్చారు. విద్యార్థులు తమ శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి, సెక్టోరియల్ అధికారులు కర్రెప్ప, మైఖేల్, శ్రీనివాసులు, శిక్షకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్**



గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 18 (జనం సాక్షి); బాల్య వివాహాలు నిర్మూలించేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు, సంబంధిత శాఖల అధికారులేకాక ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ పిలుపునిచ్చారు. జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ సౌజన్యంతో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జస్ట్ రైట్స్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన కల్పించేందుకు బాల్య వివాహ ముక్త్ భారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా రూపొందించిన రథయాత్ర వాహానాన్ని బుధవారం ఐడిఓసి ఆవరణలో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి.ఎం. సంతోష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటినప్పటికీ అక్కడక్కడ బాల్యవివాహాలు జరుగుతుండడం బాధాకరమన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు,కేటీ దొడ్డి మండలాల్లోని కొన్ని గ్రామాల్లో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటిని నిర్మూలిం చేందుకు ప్రజలందరూ సామాజిక బాధ్యతతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలకు సన్నాహాలు చేస్తుంటే ముందుగానే తెలుసుకొని ఆపివేసేందుకు చిత్తశు ద్ధితో కృషి చేయాలని, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. అమ్మాయిలకు 18 ఏళ్లలోపే పెళ్లి చేయడం వలన వారి చదువు మధ్యలోనే ఆగిపోతుందని, ఆరోగ్యపరంగానూ ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. చిన్న వయసులోనే గర్భం దాల్చడం వలన తల్లితోపాటు శిశువు ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని ఫలితంగా రెండు, మూడు తరాలు వివిధ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాల్లో పాలుపంచుకునే వారందరికీ చట్టపరంగా వివిధ శిక్షలు వేయడం జరుగుతుందని ప్రజలకు పూర్తిస్థాయిలో అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. పౌరులందరూ బాల్యవివాహాల నిర్మూలనను సామాజిక బాధ్యతగా భావించి ప్రభుత్వానికి సహకరించాలని పేర్కొన్నారు. 2030వ సంవత్సరం నాటికి దేశంలో బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం,బాల్య వివాహ ముక్త్ భారత్ ఈ రథయాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సందేశం ప్రతి మండలానికి,గ్రామానికి, ప్రతి ఒక్క ఇంటికి చేరేలా సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనపై ముద్రించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి విడుదల చేశారు. బాల్య వివాహాలు లేని భారతదేశము నినాదంతో రూపొందించిన సిగ్నేచర్ క్యాంపెయిన్ బోర్డుపై కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు తమ సంతకాలు చేశారు. అలాగే బాల్యవివాహాల నిర్మూలన ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శంకర్, డిడబ్ల్యుఓ సునంద, డీఈవో విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత,డీసీపీఓ నరసింహ,రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్,జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు,జస్ట్ రైట్స్ సమన్వయకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల అన్నం తినలేక చస్తున్నాం

**- ఇదేమిటి అని అడిగితే బూతులు తిడుతున్నారు**

**- గట్టిగా అడిగితే బెదిరింపులకు గురిచేస్తున్నారు**

**- వెల్దండ గురుకుల విద్యార్థినుల ఆందోళన**

**- ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు**



వెల్దండ ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమశాఖ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు వారం రోజులుగా ఉడికిఉడకని పురువుల అన్నం తినలేక పస్తులు ఉంటున్నాం. కడుపు మండిన విద్యార్థినులు రోడ్డెక్కారు. పురుగుల అన్నం తినలేక చస్తున్నామని ఆక్రోశం వెళ్లగక్కారు. బుధవారం హైదరాబాద్ -శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారి పై బైఠాయించి ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ అంటూ ఆందోళన చేపట్టారు. ప్రిన్సిపల్ స్వర్ణరత్నంను సస్పెండ్ చేయాలని పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. మాట్లాడుతూ పురుగుల అన్నం పెడుతూ, అడిగితే పురుగులను తీసేసి తినండి అంటున్నారని, సమస్య ఎవరికైనా చెప్పిన తమను టార్గెట్ చేసేవారని తెలిపారు. ప్రతి నెల విద్యార్థుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసుకునేదని, ఎందుకు మేడం అంటే పాఠశాల లో మౌలిక వసతుల కోసమని చెప్పేది కానీ ఆ డబ్బులతో ఏమీ చేయకుండా సొంతంగా ఖర్చులకు ఉపయోగించుకునేదని తెలిపారు. ఫెస్టివల్ పార్టీ కానీ, ఫ్రెషర్ పార్టీ కానీ ప్రిన్సిపల్ మైక్ లోనే దుర్భాషలాడేవారని, పురుగుల అన్నం తిని అస్వస్థతకు గురవుతున్నామని, తమ ఆరోగ్యాలతో ప్రిన్సిపల్ చెలగాటం ఆడుతున్నారని, ఈ ప్రిన్సిపల్ మాకొద్దని, వెంటనే ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని తహసీల్దార్ కార్తీక్ కుమార్, వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఎస్సై కురుమూర్తి హామీ ఇచ్చారు.

**ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి : దళిత సంఘాలు**

పురుగుల అన్నం తినలేక గురుకుల పాఠశాల విద్యార్థినులు రోడ్డెక్కి ధర్నా చేస్తున్న ప్రిన్సిపాల్ ఏమాత్రం పట్టించుకోకుండా ఉన్నారని దళిత సంఘాల నాయకులు జంగిలి నిరంజన్, పోలే అశోక్, జంగిలి ఆనంద్, సామెల్, కొయ్యల పుల్లయ్య, గోరటి సుధాకర్, గోరటి సంజీవ, జంగిల్ ప్రవీణ్, ఏకుల వెంకటేష్, దూళ్ల పెద్దయ్యతో పాటు మరి కొంతమంది నాయకులు ఆగ్రం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల చెందిన పిల్లలు ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్నారని, వారికి పురుగుల అన్నం ఎలా పెడతారని, ప్రిన్సిపల్ వెంటనే సస్పెండ్ చేసి సర్వీస్ రిమూవ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అలీ, పంచాయతీ కార్యదర్శి గిరి, ఆయా ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

**గురుకుల ప్రిన్సిపల్ పై ఫుడ్ కమిషన్ ఆగ్రహం**

వెల్దండ మండల కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పురుగుల అన్నం పెడుతున్నారని బుధవారం ఉదయం విద్యార్థినిలు శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ విషయమై సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తమ అనుచరుల ఫోను ద్వారా విద్యార్థినిలతో మాట్లాడారు. పురుగుల అన్నం పెడుతున్నారని విద్యార్థినిలు చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డికి వివరించి అలాగే ప్రిన్సిపల్ స్వర్ణ రత్నం మమ్మల్ని వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో కమిషన్ చైర్మన్ వెంటనే ఎస్సీ కమిషన్కు సిఫార్సు చేసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కుమార్ ను పాఠశాలను తనిఖీ చేయాలని ఆదేశాలిచ్చారు.








# పెబ్బేరు, వనపర్తి నూతన మున్సిపల్ చైర్మన్‌లకు, వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం

శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 18 జనం సాక్షి
పెబ్బేరు, వనపర్తి నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన పెబ్బేరు చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వనపర్తి చైర్మన్ ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్‌కి వనపర్త వైస్ చైర్మన్ మధు సుధన్ గౌడ్‌కి శాలువాతో సన్మానించి,అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం పాల్గొన్న శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిచెర్ల శ్రీహరి, మరియు వర్డ్ సభ్యులు నవీద్, శేఖర్,భాస్కర్,మరియు గ్రామ అధ్యక్షుడు గోవిందు, రామచంద్రయ్య, విష్ణు, రమేష్, బొక్కలయ, మహేష్,అంజి,టైలర్ అంజి, అబ్దుల్ సమీర్,వెంకటేష్ నాయక్ డైరెక్టర్, చంద్రశకర్, సంపత్, నగరాల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహలక్ష్మితో పేదలకు సొంతిళ్లు

**ఖలీల్ పూర్‌లో తొలి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం**



న్యాల్ కల్, ఫిబ్రవరి 18, (జనం సాక్షి) : అర్హులైన పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ గృహ లక్ష్మి పథకాన్ని అమలు చేసిందని, మండలంలో గృహ లక్ష్మీ పథకం ద్వారా ఇండ్ల నిర్మాణాల పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్ లు అన్నారు. బుధవారం మండలంలోని ఖలీల్ పురం గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇంటిని తొలిసారి ప్రారంభించారు. ప్రత్యేక పూజలు చేసి ఇంటిలోకి ప్రవేశించారు. లబ్ధిదారులు స్థానిక ప్రజా ప్రతినిధులు, కారులకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బి.వెంకటేశం, ఉప సర్పంచ్ దేవదాస్, సహకార సంఘం మాజీ చైర్మన్ జగన్నాథ్ రెడ్డి, పార్టీ శ్రేణులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, తుక్కన్న, మోహన్, లబ్ధిదారు నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మరణించిన విట్టల్ కుటుంబానికి అండగా ఉంటాం

తూప్రాన్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి): తూప్రాన్ మండల్ మల్కాపూర్ ఆదర్శ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ కార్యకర్త చింతల విట్టల్ (26)మంగళవారం రాత్రి చేగుంట పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విటల్ మరణ వార్త తెలుసుకొని బుధవారం మల్కాపూర్ గ్రామానికి బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు ఒంటేరు విజయవర్ధన్ రెడ్డి చేరుకొని కుటుంబానికి సంతాపం తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తో కలిసి అందజేశారు. భవిష్యత్తులో విట్టల్ కుటుంబానకి పార్టీ అండగా ఉంటుందని విజయవర్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## సహజ సాగుపై రైతులకు అవగాహన

మునిపల్లి, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) వ్యవసాయంలో రసాయన ఎరువులు వాడకం తగ్గింపుపై రైతులకు బుధవారం నాడు మండల పరిధిలోని మేళాసంఘం గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని ఏవో అనిత రెడ్డి సమక్షంలో



నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో అనిత రెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులు పురుగు మందులు వాడకుండా పశువుల పేడ, మూత్రం ఇతర ప్రకృతి సిద్ధమైన వాటిని వాడితే అధిక లాభాలు వస్తాయని రైతులకు సూచించారు. అలాగే నాణ్యమైన పంటల ఉత్పత్తి పొందడం, ఖర్చు తగ్గించి నేల సారవందాన్ని పెంచుతూ నేల ఆరోగ్యం కాపాడుతూ భూమి లోపల ఉన్న సూక్ష్మజీవుల సంఖ్యను పెంచుతూ వివిధ రకాల పురుగులను నియంత్రించేందుకు మేలైన దిగుబడి సాధించడంలో సహజ వ్యవసాయం తోడ్పడుతుందని రైతులకు వివరించారు. వ్యవసాయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నిఖిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో తగలబెట్టిన వైనం

జనంసాక్షి ఫిబ్రవరి 18నర్సాపూర్
నర్సాపూర్ పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీకి చెందిన మహమ్మద్ జాకీ తండ్రి జమీర్ 32 సంవత్సరాలు వృత్తి ఆటో డ్రైవర్ తనకు పట్టణానికి చెందిన రేష్మ బేగంతో మనస్పర్థం ఉండేదని వివాదం విషయం 16 -2 న తమ పెద్దలు సమక్షంలో ఒప్పంద పత్రం రాసుకున్నప్పటికీ 17 -2 నాడు రాత్రి ఫోన్ చేయగా లేపనందున తన జీవన ఆధారమైన ఆటోూ35ూా 3276 తగులబెట్టింది అని జాకీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు ఎస్ఐ రంజిత్ కుమార్ రెడ్డి తెలిపారు.




## "పేద కుటుంబానికి పెద్ద కష్టం"

### వైద్య చికిత్స కోసం ఎదురుచూపు



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 18 : నిరుపేద కుటుంబానికి పెద్ద సమస్య వచ్చింది. చేర్యాల పట్టణానికి చెందిన నిరుపేద, భవన నిర్మాణ కార్మికుడు చుంచు అశోక్ కుమారుడు వివేక్ కు అకస్మాత్తుగా కడుపు నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు పరీక్షించి కడుపులోని పేగులు మల్చుకుపోవడంతో నీరు పేరుకుపోయిందని ప్రాణానికి ప్రమాదం ఉందని సూచించారు. ఈ చికిత్స చేయడం కోసం పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చవుతాయని తెలపడంతో ఆ నిరుపేద కుటుంబ సభ్యులు దిక్కు తోచని స్థితిలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ వైద్య చికిత్స కోసం తోచిన సహాయంగా 8143464748 నెంబర్ కు గూగుల్, ఫోన్ పేయ్ చేసి ఆర్థిక సహకారం అందించాలని వేడుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గిరిజన మహిళ మృతి

### ఆర్టీసీ బస్సు ట్రాక్టర్ను ఓవర్టేక్ చేసే క్రమంలో దుర్ఘటన

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18 (జనం సాక్షి):
ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్ను ఓవర్టేక్ చేసే క్రమంలో జరిగిన ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రంగంపేట శివారులో బుధవారం జరిగింది. గ్రామస్తులు, మృతురాలి భర్త నునావత్ దీప్లా కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ద కౌడిపల్లి మండలం వెంకటాపూర్ ఎర్రమట్టి తండాకు చెందిన నునావత్ దీప్లా , అతని భార్య శాంతి దుంపలకుంట సమీపంలోని పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా, మార్గమధ్యలో రంగంపేట శివారులో అతివేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు ట్రాక్టర్ను ఓవర్టేక్ చేసే క్రమంలో ట్రాక్టర్కు తగలడంతో రోడ్డు పక్కనుండి వెళ్తున్న మోటార్ సైకిల్ పైకి ట్రాక్టర్ దూసుకెళ్లింది. దీంతో మోటార్ సైకిల్ పై ఉన్న నునావత్ శాంతి (48)పై నుంచి ట్రాక్టర్ టైర్ వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త దీప్లా కు గాయాలయ్యాయి. మృతురాలి భర్త దీప్లా ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మహమ్మద్ మొహినుద్దీన్ కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.





## సంప్రదాయాలకు ప్రతిరూపమే పండగలు

### - హద్నూర్ ఎస్సై సుజిత్

న్యాల్ కల్, ఫిబ్రవరి 18, (జనం సాక్షి) : సంప్రదాయాలకు ప్రతిరూపమే పండగలని, శాంతియుత వాతావరణం, ఇతర మతస్తులకు ఎలాంటి విఘాతం కలగకుండా పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని, మతవిద్దేశాలను రెచ్చగొడితే చట్ట పరమైన చర్యలు తప్పవని హద్నూర్ ఎస్సై సుజిత్ హెచ్చరించారు. ఈ నెల19న శివాజీ మహారాజ్ జయంతి, రంజాన్ మాసం ప్రారంభం కావడంతో బుధవారం మండలంలోని హద్నూర్ పోలీస్ స్టేషన్ లో శాంతియుత వాతావరణం కోసం ప్రత్యేకంగా పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన భక్తులు, యువకులతో పీస్ కమిటీని ఏర్పాటు చేశారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, అధికార, విపక్ష పార్టీ శ్రేణులు, యువకులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ చేసిన సర్పంచ్ కమలాకర్ యాదవ్

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 18 : మద్దూరు మండలం జాలపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య బిల్డింగ్ నిర్మాణ పనులు 10 లక్షల ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామసర్పంచ్ కమలాకర్ యాదవ్, స్థానిక మద్దూరు మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ.. మహిళా సంఘం సభ్యులకు సమావేశాలు నిర్వహించడం కోసం,మహిళా సాధికారత కోసం, మహిళలను వారి సొంత కాళ్లపై నిలబడేలా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని వారి సౌలభ్యం కోసం స్వంత భవనం నిర్మించడానికి నిధులు కేటాయించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, ఉపసర్పంచ్ పర్షరం గౌడ్,వార్డ్ సభ్యులు, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ నారోజు శ్రీనివాస్, మాజీ సర్పంచులు రాంరెడ్డి,నర్సిములు యాదవ్,కరుణాతిరుపతి



యాదవ్,గంగాధర్, పంచాయతీరాజ్ ఏఈ గౌసోద్దీన్, సీసీ కనకచంద్రం, వివో, వివోఏ,అంగన్వాడి టీచర్, డీలర్, ఆశావర్కర్, ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ గౌడ్, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 15వ వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తా



తూప్రాన్ ఫిబ్రవరి 18 ( జనం సాక్షి):
15వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని సమస్యలు లేని వాడు కౌన్సిలర్ కొడిప్యాక అన్నపూర్ణ నారాయణ గుప్తులు తెలిపారు.తనను కౌన్సిలర్ గా గెలిపించి సహకరించిన వార్డు ప్రజలతో మమేకమై ప్రతి ఇంటికి వెళ్లి ధన్యవాదములు తెలిపిన సందర్భంగా మాట్లాడారు. వార్డు ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటానని అన్నారు. సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి కోడిప్యాక అన్నపూర్ణ నారాయణ గుప్తా వీరితో పాటు వార్డు ప్రజలు కాంగ్రెస్ నాయకులు సంఖ్యలో పాల్గొని కౌన్సిలర్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# చాంద్ నజర్ ఆగయా..

## నెలవంక తొంగి చూసింది..
### ఉపవాస సైరన్ మోగింది

రంజాన్ నెలలో ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించింది. సర్వ మానవాళికి ఖురాన్ మార్గదర్శకం చేసింది. సత్యాసత్యాలను వేరుచేసే స్పష్టమైన ఆదేశాలు ఈ గ్రంథంలో ఉన్నాయి. రంజాన్ నెలలో ముస్లింలు రోజూ ఖురాన్ గ్రంథం పఠనం చేస్తారు.

- పుణ్యాలు మూటకట్టుకునే పవిత్ర రంజాన్ మాసం
- నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం
- జిల్లావ్యాప్తంగా ముస్తాబైన మసీదులు
- నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం

**నమాజుల ప్రాముఖ్యం**

రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఉపవాసాలతోపాటు ప్రతిరోజూ ఐదు పూటల నమాజ్ అదనంగా రాత్రి ఇషా నమాజ్ తర్వాత 20 రకాతుల తరావీహ్ నమాజులు చేస్తారు. రంజాన్ మాసంలో అధికంగా దైవధ్యానం చేయాలని, దివ్య ఖురాన్ గ్రంథాన్ని కనీసం ఒకసారి పారాయణం చేయాలని విశ్వ ప్రభువు ఆజ్ఞగా ప్రవక్త ఉద్బోధించారు. ఈ లక్ష్య సాధనకై నెలంతా తరావీహ్ నమాజ్ లో దివ్య ఖురాన్ పారాయణం చేస్తారు.



**అదిగో ఆకాశంలో ఆ వంక.. మెరుస్తూ కనిపిస్తోంది నెలవంక.. సకల శుభాల మాసంవస్తోందంటూ.. ఉపవాస దీక్షలకు సిద్ధంగాఉండాలంటూ తియ్యటి కబురు మోసుకొచ్చింది. గురువారం సాయంత్రం ఆకాశంలోనెలవంక దర్శనమివ్వడంతో రమజాన్ మాసం ప్రారంభమైంది. ముస్లింలు గురువారం రాత్రి నుంచి మసీదుల్లో ప్రత్యేక తరావీహ్ ప్రార్ధనలు కొనసాగిస్తారు.ఈ నెల 18 న నెలవంక కనిపించడం తో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉపవాస దీక్షలు ప్రారంభం అయ్యాయి.**

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 18( జనంసాక్షి)

'దైనందిన జీవితాల్లో తెలిసో తెలియకో చేసిన పాపాలను కడిగేసుకోవడమే కాకుండా బోలెడన్ని పుణ్యాలు మూటగట్టుకునే అవకాశాన్ని 'అల్లాహ్' రంజాన్ రూపంలో తమకిచ్చారని ముస్లింలు భావిస్తారు. ఈనెలలో వచ్చే 'ఒక రాత్రి వెయ్యి రాత్రులకంటే గొప్పది. ఆరోజే ఇస్లాం మతానికి దిశానిర్దేశం చేసే ఖురాన్ అవతరించింది..' అని రంజాన్ మాసం గురించి ఇస్లాం మత దేవదూత జిబ్రయిల్ చెప్పిన మాటలివి. ఈ మాటలతోనే ఈనెల ప్రత్యేకత ఎంతనేది అర్థమవుతోంది. అందుకే రంజాన్ లో ముస్లింలు ఉపవా సాలు, ఖురాన్ పఠనం, ఐదుపూటల నమాజు, దానధర్మాలు చేయడంలోనే తమ పరమార్థం ఉన్నట్లు భావిస్తారు.

**దాన ధర్మాల ఆచరణ**

రంజాన్ మాసంలో ముస్లింలు అధికంగా దాన ధర్మాలు చేస్తారు. దీనినే 'జకాత్' అంటారు. ఏడాది పాటు తన వద్ద నిల్వ ఉండే ధనంపై జకాత్ ఇవ్వాల్సిందే. ప్రతి ముస్లిం తన వద్ద ఉన్న ధనం నుంచి రెండున్నర శాతం నిర్ణీత మొత్తంలో పేదవారికి దానం చేయాలి. మానవునిలోని ధన వ్యామోహాన్ని దూరం చేసేందుకు అల్లాహ్ అత నిపై జకాత్ను ఫర్జ్ (విధి)గా నిర్ణయించారు. ఎవ రైతే పేద వారికి దానాలు చేయకుండా ధనాన్ని కూడబెట్టుకుంటారో ఆ ధనం ఖయామత్ (ప్రళయం) రోజు విష సర్పంగా మారి అతని కంఠాన్ని భారమైన హారంలా చుట్టుకుంటుందని ఇస్లాం ధర్మం బోధిస్తుంది. జకాత్ ఏడాది కాలంలో ఎప్పుడైనా ఇవ్వవచ్చు కానీ, రంజాన్ నెలలో ఇస్తే మరింత పుణ్యం ఉంటుంది.



**'ఖురాన్' అవతరించిన నెల**

రంజాన్ నెలలో ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించింది. సర్వ మానవాళికి ఖురాన్ మార్గదర్శకం చేసింది. సత్యాసత్యాలను వేరుచేసే స్పష్టమైన ఆదేశాలు ఈ గ్రంథంలో ఉన్నాయి. రంజాన్ నెలలో ముస్లింలు రోజూ ఖురాన్ గ్రంథం పఠనం చేస్తారు. ఈ మాసంలో అధి కంగా దైవ ధ్యానం చేయాలని, దివ్య ఖురాన్ ను పఠించాలని మహ్మద్ ప్రవక్త బోధించారు. ఈ లక్ష్య సాధనకు నెలంతా తరావీహ్ నమాజ్ లో దివ్యఖురాన్ గ్రంథాన్ని పారా యణం చేస్తారు.

**సహర్.. ఇఫ్తార్**

చంద్రుడి వీక్షణను బట్టి నెలల్ని లెక్కించి ఇస్లాం క్యాలెండర్ ఉపవాస దీక్ష తీసుకోవడంతో పాటు విరమణకు సూర్యోదయ అస్తమ సమయాల్ని ప్రాతిపదికగా తీసుకుంటారు. సూర్యోదయం కంటే ముందే అన్నపానీయాలు ముగించుకోవ డాన్నే సహర్ అంటారు. సహర్ అయ్యాక ఉపవాసం దీక్షను తీసుకుంటున్నట్లు మన స్ఫూర్తిగా ఒప్పుకోవాలి. ఇక అప్పటి నుంచి దీక్ష ప్రారంభం కాగా ఆ ఉపవా సాన్ని సూర్యాస్తమయం అయ్యాకే ఇఫ్తార్ అనే అల్పహార విందుతో ముగించాలి. ఉపవాస దీక్షలో ఉన్నవాళ్లు తన నోటిలోని లాలాజలాన్ని కూడా మింగడానికి ఇస్లాం మతం అంగీకరించదు.

**నియమాలు.. ప్రాముఖ్యం**

ఇస్లాం సౌధానికి ఉండే మూలస్థంబాల్లో రంజాన్ రోజా (ఉపవాసాలు) ఒకటి. ఈ ఉపవాసాలు విస్మరించడం అంటే మొత్తం ఇస్లాంనే విస్మరించడం అవుతుంది. రోజాలో ఉన్నప్పుడు వాటి బాహ్య నియమాలతోపాటు, అంతర్ నియమాలు కూడా తప్పకుండా పాటించాలి. అబద్దంచెప్పడం, చాడీలు చెప్పడం, దూషించడం, పరోక్షంగా నిందించడం, దురుసుగా మాట్లాడం, అశ్లీల మాటలు పలకడం, పొట్లాటకు దిగడం మొదలైనవాటికి దూరంగా ఉండాలి. ఇది ఇతరసమయాల్లో కూడా పాపకార్యాలే.

**ప్రత్యేక రాత్రులు**

రంజాన్ మాసంలో ప్రత్యేక రాత్రులు ఉంటాయి. మాసం ప్రారంభం నాటి నుంచి 21వ రాత్రి 23వ, 25వ, 27వ, 29వ ప్రత్యేక రాత్రులలో వీటినే షబేఖదర్ అంటారు. ఈ రోజులలో జాగరణ చేయడం ద్వారా 129 సంవత్సరాలు జాగరణ చేసిన ఫలితం దక్కుతుందన్నదని ముస్లింల విశ్వాసం. అదే విషయాన్ని ఖురాన్ కూడా చెబుతున్నది.

**ముస్తాబైన మసీదులు**

రంజాన్ నెల ప్రారంభం కానుండడంతో నమాజుల నిమిత్తం సంగారెడ్డి జిల్లాలో మసీదులను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. ప్రత్యేక ప్రార్ధనల కోసం వచ్చే ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆయా మసీదు కమిటీలు అన్ని ఏర్పాట్లు చేపట్టాయి. ముక్యంగా సంగారెడ్డి, సదాశివాపేట, కోహిర్, జహీరాబాద్, జోగిపేట, న్యాల్కల్, నారాయణ్ ఖేడ్, పటాన్చెరు, తదితర పట్టణ, మండలాలలో మసీదులను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

